## ఉప్పల్ అభివృద్ధికి సహకరించండి



వివరాలు 02లో..

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 10, మార్చి 2024 పేజీలు: 04

# వేయి ఎలుకల్ని తిన్న పిల్లి.. పుణ్యం కోసం తీర్థయాత్రలకు పోయినట్లుంది

## ఎమ్మెల్సీ కవితపై పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఫైర్..



హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్) -మార్చి 09:

**వెయ్యి ఎలుకలు తిన్న** పిల్లి పుణ్యం కోసం తీర్థ యాత్రలకు పోయినట్లుగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వైఖరి ఉందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శనివారం గాంధీ భవన్‌లోఏఐసీసీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ల ఆధ్వర్యంలో పాలకుర్తి, వర్ధన్నపేట నియోజక వర్గాల చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ కూతురు కవిత ధర్నా చౌక్ వద్ద శివరాత్రి రోజున చేసిన ధర్నా చేసిందని, ఆమె వైఖరి చూస్తే నవ్వొస్తుందన్నారు. ఇంతకాలం పక్కన పెట్టిన జాగృతిని మళ్ళీ తెరిచిందన్నారు. తెలంగాణ జాగృతి పదేళ్ల బీఆరెస్ ప్రభుత్వంలో ఏనాడైనా మహిళల గురించి మాట్లాడారా అని అడిగారు. అధికారంలో ఉండగా కవితకు ఏనాడూ గుర్తుకు రాని మహిళలు పదవి పోగానే గుర్తుకు వచ్చారా అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ప్రాధాన్యత ఇచ్చి పనులు చేస్తున్నామని ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొదట మహిళల కోసమే ఉచిత ఉచిత బస్ మిగతా 2లో..

# గ్రామానికి ఇలాంటి శ్రీమంతుడు ఒక్కడు చాలు

- పేదలకు కంటి వెలుగునదించ్చేందుకు ముందుకొచ్చిన జలంధర్ రెడ్డి బ్రదర్స్
- మాచారంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క
- పది రోజులపాటు కంటి సమస్యలు ఉన్నవారికి శాస్త్ర చికిత్సలు..
- చెన్నై నుండి వచ్చిన శంకర నేత్రాలయ బృందం..
- సీతారామాంజనేయ స్వామి వారికి మంత్రి, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

## వైద్యం కోసం ఎంత దూరమైనా వెళ్తాం



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ మార్చి 9:

శ్రీమంతుడు చాలామంది ఉంటారు కానీ అందులో పదిమందికి సేవా అందించే గుణం కొందరికి మాత్రమే ఉంటుందని అందులో అనూష ప్రొడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండపల్లి జలంధర్ రెడ్డి బ్రదర్స్ ఒకరని శిష్యు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో అనూష ప్రాజెక్టు మిగతా 2లో..



# వేయి ఎలుకలు తిన్న పిల్లి పుణ్యం కోసం తీర్థయాత్రలకు పోయినట్టుంది..



(మొదటిపేజీ తరువాయి..)

సౌకర్యం అమలు చేసిందన్నారు. అలాగే మహిళలకు 500 రూపాయలకు గ్యాస్ పథకం, ఉచిత గృహ విద్యుత్తో పాటు అన్ని పథకాలు మహిళ కోసమే అమలు చేశామన్నారు. కవిత మహిళల కోసం ఎలాంటి రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్న వారందరికీ హృదయ పూర్వక స్వాగతం పలుకుతున్నానని ఎమ్మెల్యే అన్నారు. సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడు నెలలుగా చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లో మంచి స్పందన కలిగిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విస్తృత స్థాయి కార్యక్రమాలతోనే వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున కాంగ్రెస్ లోకి వస్తున్నారన్నారు. వాళ్ళందరినీ కాంగ్రెస్ పార్టీ ఆదరిస్తుందన్నారు. ఎవరికి ఏ స్థాయి లో ప్రాధాన్యత ఇవ్వాలో అలాగే ఇస్తామన్నారు. పాత నాయకులు,కొత్త నాయకులు కలిసికట్టుగా పని చేసి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.

# ఉప్పల్ అభివృద్ధికి సహకరించండి

- ఆదేశించిన సీఎం రేవంత్



**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:** ఉప్పల్ ప్రాంతంలో చెరువులు కబ్జాలకు గురికావడం మాత్రమే కాకుండా అనేక చెరువుల్లో ఉన్న గుర్రపు డెక్క సమస్యను పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని కోరారు స్పందించిన సీఎం ఆ సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని హెచ్ఎండి అధికారుల ను ఆదేశించారు ప్రత్యేక కార్యాచరణతో ముందు కు సాగాలన్నారు ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ ఏర్పాట్ల కోసం ముస్లిం మత పెద్దలతో

# ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమీక్ష

**నేటి ఫోకస్ న్యూస్, సైనిక్ పురి:**

రంజాన్ ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని రంజాన్ పండుగ ఏర్పాట్ల గురించి ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయిస్తామని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముస్లిం మత పెద్దలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జిహెచ్ఎంసి జలమండలి సానిటేషన్ మరియు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడి రంజాన్ పండుగ ఏర్పాట్లకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఉప్పల్ నియోజకవర్గ మైనార్టీ ఇన్చార్జ్ ఎంకే బద్రుద్దీన్ , అలీమ్, రహీం రఫిక్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామానికి ఇలాంటి శ్రీమంతుడు ఒక్కడు చాలు..





(మొదటిపేజీ తరువాయి..)

ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీస్తు శేషులు అండపల్లి నారాయణరెడ్డి వడ్డే దేవమ్మ గారి జ్ఞాపకార్థం సందర్భంగా ఉచిత కంటి పుర శాసనసభ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరానికి చెన్నై నుండి శంకర నేత్రాలయ కంటి వైద్య శాల బృందం రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జడ్పిటిసి అనురాధ కంటి వైద్య శిబిరానికి హాజరయ్యారు. ముందుగా మంత్రి పదవి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా నల్లమల్ల ప్రాంతానికి మంత్రి సీతక్క రావడంతో మాచారం గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీశ్రీశ్రీ రామాంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. తధానంతరం నూతనంగా చెన్నై నుండి వచ్చిన కంటి నేత్రాలయ బస్సులను మంత్రి, ఎమ్మెల్యే ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. నల్లమల్ల ప్రాంతాన్నికి నాకు అవినాబావ సంబంధం ఎంతో ఉందన్నారు. అదిలాబాద్ నుండి నల్లమల్ల అడవుల వరకు అడవి బిడ్డలు ఉన్నారు వారి తలరాతలు ఇంకా మారేది ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత పోడు భూములపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. పోడు భూములకు పట్టాలిచ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని తెలిపారు. మన నల్లమల్ల ప్రాంతానికి చెందిన సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లతోపాటు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో తీసుకెళ్తారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ఒకటి ఒకటిగా అమలు చేస్తూ ముందుకు వెళుతున్నారు. పేద మహిళలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరికి ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు. పేదరికంలో ఉన్న ప్రతి ఒక్కరికి 200 యూనిట్లు కరెంటు ఫ్రీగా ఇస్తుందని తెలిపారు. ఈనెల 11వ తేదీన సీఎం చేతుల మీదుగా పేదలకు నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తుందని అన్నారు. అదేవిధంగా ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని గుర్తు చేశారు. 33 శాతం మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో ఎవరు నిరుత్సాహపడే అవసరం ఉండదని భరోసా ఇచ్చారు. పదేళ్ల దోరల గడిల పాలనలో ప్రజలు ఆగమైపోయారన్నారు.

### గ్రామాలలో శ్రీమంతులు ఉంటారు కానీ సేవ చేసేవారు ఒకరిద్దరే.....

గ్రామంలో శ్రీమంతుడు ఉంటారు కానీ అందులో సేవా చేసే గుణం కొందరికి మాత్రమే ఉంటుందన్నారు. అనూష ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జలంధర్ రెడ్డి బ్రదర్స్ మారముల గ్రామమైన మాచారం గ్రామంలో జన్మించడం పట్ల ఆ గ్రామానికి సేవలు చేయాలని దృఢమైన ఆలోచన రావడం ఎంతో హర్షించదగ్గ విషయమని అన్నారు. జలంధర్ రెడ్డి ఇప్పటికే గ్రామంలో గుడి, బడి, రోడ్డు తన సొంత ఖర్చులతో దాదాపు రూ.5 కోట్లకు పై వెచ్చించి అభివృద్ధి పథంలో నడిపించడం శుభపరిణామం అన్నారు. అంతటితో ఆగకుండా పేద ప్రజలు ఆరోగ్యంపై వైద్యం చేయించుకోవడానికి ఎంత దూరమైన వెళ్లి రోగాన్ని న్యాయం చేసుకుంటారని, అలా పేద ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని ప్రజలకు ఏదో సేవ చేయాలని సంకల్పంతో మాచారం గ్రామంలో శంకర నేత్రాలయ కంటి వైద్య శిబిరం 10 రోజులపాటు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అది పేద ప్రజల కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం అందులో నా చేతుల మీద కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించడం ఇంకా సంతోషంగా ఉందన్నారు. జలంధర్ రెడ్డి బ్రదర్స్ ఆయన కుటుంబాన్ని ఆ దేవుడు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో చూడాలని ఈ సందర్భంగా కోరారు. జలంధర్ రెడ్డి లాంటి వారు గ్రామానికి ఒక్కరు ఉంటే చాలని అభినందించారు. డబ్బులు ఎంతోమంది కాడ ఉంటాయి కానీ ఆకలి తీర్చేవారు ఒక్కడు ఉంటే చాలు అలాంటి వ్యక్తి మన శ్రీమంతుడు జలంధర్ రెడ్డి అన్నారు.



ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ.. మన కష్టసుఖాలు మంత్రి సీతక్కకు అన్ని తెలుసునని ఈ ప్రాంతానికి మీ సహాయ సహకారాలు కావాలని మంత్రిని కోరారు. ఏజెన్సీ ప్రాంతమైన అమ్రాబాద్, పదర మండలాలలో పోడు భూములతో ఫారెస్ట్ అధికారుల చేత అనేక ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా పోడు భూములు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇప్పించే విధంగా చూడాలన్నారు. ఈ వర్షాకాలం సీజన్లో సాగు చేసుకుంటున్న భూములపై ఫారెస్ట్ శాఖ వారు ఎలాంటి వర్ధిల్లు లేకుండా ప్రతి ఒక్కరూ సాగు చేసుకునే విధంగా చూడాలని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. అదేవిధంగా అమ్రాబాద్ మండల కేంద్రంలో 220 కెవి సబ్ స్టేషన్ కు అనుమతులు ఇచ్చే విధంగా చూడాలన్నారు. అమ్రాబాద్ పదర మండలాలకు కేసు ద్వారా సాగునీరు అందించేందుకు సీఎం దృష్టికి తీసుకువెళ్లి మండలాల ప్రజలకు సాగునీరు అందించే విధంగా కృషి చేయాలని తెలిపారు. అమ్రాబాద్ మండలంలో మహిళలకు ప్రస్తుతి భవనాన్ని మంజూరు చేయాలని కోరారు. ఈ ప్రాంతం ప్రజలు అభివృద్ధి పథంలో అన్ని రంగాల్లో వెనుకబడ్డారని, ఇక్కడ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు పరిశ్రమలను నిర్మించే విధంగా ప్రత్యేక శ్రద్ధ చూడాలని కోరారు. నాడు శ్రీమంతుడు రైల్ సినిమా చూశాము నేడు రియల్ శ్రీమంతుడు చూస్తున్నామని తెలిపారు. జలంధర్ రెడ్డి లాంటి వాళ్లు గ్రామానికి ఒక్కరు ఉంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఈ సందర్భంగా కొనియాడారు. తధానంతరం జలంధర్ రెడ్డి ఫ్యామిలీని మంత్రి, ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి డాక్టర్ అనురాధ, అమ్రాబాద్ ఎంపీపీ శ్రీనివాసులు, ఈఎంసి ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీరింగ్ గణపతి, కంటి వైద్య డైరెక్టర్ శంకర్, జలంధర్ రెడ్డి బ్రదర్స్ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరి నారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ పెద్దిరాజు, గ్రామస్తులు రామచంద్రయ్య, రేనయ్య, రామకృష్ణ, వివిధ గ్రామాల ప్రజలు, కంటి పరీక్షలకు వచ్చిన వందలాదిమంది హాజరయ్యారు.





## మంత్రి సీతక్కకు ఘన స్వాగతం

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)–చారకొండ వెంకటేష్ మార్చి 9:

తొలిసారి నల్లమల్ల ప్రాంతానికి గ్రామీణ పర్యాటకశాఖ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క రాక కోసం మన్ననూరు ప్రజలు ఎదురు చూశారు. మధ్యాహ్నం 12 గంటలకు అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామానికి చేరుకోవడం పట్ల గ్రామానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రికి ఘన స్వాగతం పలికి, పూల బొక్కెలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామంలోని ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌లో మహిళలతో మంత్రి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ జెడ్పిటిసి అనురాధ, మాజీ ఎంపీపీ శంభు శోభ, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్ళు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఫైనల్ సెలక్షన్లో బోనకల్లు క్రీడాకారులు

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి
మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 09:

డాక్టర్ ఏఎస్ రావు నగర్ హైదరాబాద్ నందు మార్చి 8న జరిగిన జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఫైనల్ సెలక్షన్లో బోనకల్లుకు చెందిన ముగ్గురు క్రీడాకారులు టీ జ్యోతిర్మయి,కే రూప,జే ఓంకార్ ఎంపికయ్యారు. ఒకేసారి ముగ్గురు బోనకల్ మండలానికి చెందినవారు ఎంపిక కావడం విశేషం.బాల్ బ్యాడ్మింటన్‌కి ఎంపికైన క్రీడాకారులలో టి.జ్యోతిర్మాయి స్థానిక బోనకల్ ప్రభుత్వ పాఠశాల నందు ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నది. ఈమె గతంలో సబ్ జూనియర్ విభాగంలో చత్తీస్గడ్ రాష్ట్రం రాయపూర్ నందు జాతీయ పోటీల్లో పాల్గొనడం జరిగింది.వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు, అధ్యాపకుల ప్రోత్సాహం జ్యోతిర్మాయికి ఎంతగానో ఉంది. తమ విద్యార్థి ఎంపిక పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.మరో క్రీడాకారిణి కే.రూప బోనకల్ గురుకుల కళాశాల నందు తొమ్మిదో తరగతి చదువుతున్నది.ఈమె గతంలో సబ్ జూనియర్ విభాగంలో జాతీయ పోటీల్లో పాల్గొనడం జరిగింది. మార్చి 8న జరిగిన జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ జాతీయ క్రీడలకు ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ పార్వతి, వ్యాయామ ఉపాధ్యాయులు స్వాతి సంధ్యారాణిలు అధ్యాపక బృందం తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. తమ పాఠశాల విద్యార్థులు ఆటల్లో విద్యాసాధనలో అనేకమంది జాతీయ రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మరో క్రీడాకారుడు జై ఓంకార్ ప్రస్తుతం ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎస్ఆర్ఎన్ విజయ అన్నారు నందు మొదటి సంవత్సరం విద్యనభవిస్తున్నాడు తండ్రి వ్యాయామ ఉపాధ్యాయుడు రామకృష్ణ ప్రోత్సాహంతో ఆటల్లో ప్రావీణ్యత సంపాదించి నేడు జూనియర్ జాతీయ పోటీలకు ఎంపిక కావడం జరిగింది.కోచ్ అమరేసి లింగయ్య ప్రోత్సాహం ఎంతగానో ఉందని వారు తెలపడం జరిగింది. జాతీయ పోటీలకు ఎంపీ కాపాడిన వీరికి మార్చి 10వ తేదీ నుండి నాలుగో తేదీ వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరుగు పోటీలలో వీరు పాల్గొనన్నారు.వీరి ఎంపిక పట్ల జిల్లా బాల్ బ్యాడ్మింటన్ కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ అమరేసి లింగయ్య, పలువురు సీనియర్ క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేశారు.







# ముస్లింల మనోభావాలను దెబ్బతీసిన ఎస్సైని శాశ్వతంగా విధుల నుండి తొలగించాలి

- సర్వమతాలకు నిలయం లాంటి భారతదేశంలో ఇలాంటి సంఘటనలు జరగడం సిగ్గుచేటు..
- మతాల పట్ల విద్వేషాలు సృష్టించే వ్యక్తులపై రాష్ట్ర- కేంద్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలి..
- మైనార్టీ రాష్ట్ర నాయకులు మహ్మద్ అమీర్

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)మార్చి 09:



పట్టణ కేంద్రంలో శనివారం మైనార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ అమీర్ మాట్లాడుతూ ఢిల్లీలోని ఇందర్ లోక్ ఏరియాలో గల మసీదులో నమాజ్ చదువుకోవడానికి స్థలం లేకపోవడంతో రోడ్డుపై నమాజ్ చేస్తున్న ముస్లిం సోదరులను ఢిల్లీలోని ఇందర్ లోక్ ఏరియాకి సంబంధించిన ఒక ఎస్ఐ తాను ఎస్ఐ అని మర్చిపోయి మదమెక్కి తన కాలుతో నమాజ్ చదువుతున్న వారిని తన్నడం సభ్య సమాజం తల దించుకునేలా చేయడం సిగ్గుచేటు అని పేర్కొంటూ భారతదేశం సర్వమతాలకు నిలయమంటూ ఒక మతాన్ని మరొక మతం వారు గౌరవించుకోవడం భారతదేశ సంప్రదాయమన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గల దేశంలో ఇలాంటి మూరుల వల్ల దేశంలో మతాల మధ్య కులాల మధ్య ఘర్షణలు ఏర్పడే అవకాశం ఉంటుందని కాబట్టి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని అతన్ని విధుల(సర్వీస్) నుండి శాశ్వతంగాతొలగించాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని కోరారు. ముస్లింల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఆఎస్సై వ్యవహరించడం చాలా దారుణమన్నారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా ఢిల్లీ ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు.రాబోయే రోజుల్లో ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృత్తం అయితే ముస్లింలు ఆగ్రహానికి ఢిల్లీ కేంద్ర ప్రభుత్వాలు గురికాక తప్పదన్నారు.

# నేడు బోనకల్‌లో పర్యటించనున్న భట్టి విక్రమార్క



- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి
మాగి ముఖేష్, బోనకల్లు మార్చి 09:

మండలంలో 10.03.2024 న తెలంగాణా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,విద్యుత్ శాఖ మంత్రి గౌ.శ్రీ.మల్లు మల్లు భట్టి విక్రమార్క పలు గ్రామాల్లో పర్యటించనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు తెలిపారు.ఈ సంధర్బంగా భట్టి విక్రమార్క ఈ క్రింది గ్రామాల్లో పంచాయతీ రాజ్ ఆర్అండ్ బి రోడ్ల అభివృద్ధి పనులకూ శంఖుస్థాపన చేయనున్నారు.కావున మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని దుర్గారావు కోరారు.

### శంఖుస్థాపన చేయనున్న రోడ్ల వివరాలు

1.కలకోట నుంచి నారాయణపురం రోడ్ –(12:30 స్టార్టింగ్)
2.ఆళ్లపాడు నుంచి నారాయణపురం రోడ్–
3.ఆళ్లపాడు నుంచి కే ఎల్ రావు రోడ్ వయ గోవిందాపురం రోడ్
4.గోవిందాపురం(ఏ) నుంచి మోటమర్రి రోడ్
5.లక్ష్మీపురం నుంచి పాతర్లపాడు రోడ్

# నల్లపోచమ్మ ఆలయం వద్ద అన్నదానం



ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్: మహాశివరాత్రి సందర్భముగా ఉపవాస దీక్షలో ఉన్న భక్తులకు న్యూ బోయినపల్లి బాపూజీనగర్ లోని శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాడు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలయ కమిటీ ఛైర్మెన్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ హాజరై ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పండుగ మరుసటిరోజున ఉపవాసం ఉన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరపడం జరుగుతుంది అని అన్నారు. ఆకలితో అలమటించే వారికి అన్నదానం చేస్తే పుణ్యఫలం దక్కుతుందని, సమస్త గ్రహదోష నివారణ కలిగి దైవానుగ్రహం పొందుతారని, ప్రగాఢ విశ్వాసమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ భాటియా, ఆలయ కమిటీ నిర్వాహకులు అజిత్ కళ్యాణ్, దుర్గయ్య, రామారావు, ప్రేమ్ కుమార్ ముదిరాజ్, కంపెల్లి శ్రీకాంత్, పుట్టి నర్సింహా, నరేందర్ పాల్గొన్నారు.





# ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమానికి నిత్యవసర సరుకుల వితరణ

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి
మాగి ముఖేష్,మధిర మార్చి 09:

ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య ముద్దుబిడ్డ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు ఆర్కే ఫౌండేషన్ నిత్య అన్నదాత శ్రీ వనమా వేణుగోపాలరావు (సూరి) ఝాన్సీ లక్ష్మి ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమానికి 5000 రూపాయల బియ్యం నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా వనమ సూరి ఝాన్సీ లక్ష్మి కు ధన్యవాదాలు తెలియజేస్తూ నిత్యవసర సరుకులను అందజేసిన వారి కుటుంబ సభ్యులకు మరియు వనమా కిరణ్ కి ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ రత్నభూషిత కృతజ్ఞతలు తెలియజేశారు.





# శివ నామ స్మరణతో పోటెత్తిన ఆలయాలు

- వేకువజామునుంచే ఆలయాలకు భక్తుల పూజలు
- అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్ బోనకల్లు మార్చి 09:

బోనకల్ మండల పరిధిలో ఉన్న శివపార్వతుల ఆలయాలకు శివరాత్రి పండుగ సందర్భంగా తెల్ల వారుజాము నుండి శివపార్వతుల ఆలయాలకు భక్తులు పోటెత్తి, పరిశుద్ధ స్థానాలు ఆచరించి పూజలు నిర్వహించారు, తీర్థప్రస అన్న పానీయాలు సమర్పించారు, అలాగే లక్ష్మీపురం, గోవిందపురం గ్రామాల మధ్యలో వెలిసిన శివపార్వతుల, ఆలయానికి భక్తులు తెల్లవారుజామున నుంచే పూజలు సమర్పించారు అంతేకాకుండా శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు, వచ్చిన భక్తులు తమ కోరిన కోర్కెలు తీరాలనీ మోక్కులు చెల్లించారు, పీటల మీద కూర్చున్న దంపతులు స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించి తీర్థప్రసాదాలు, భక్తులకు అందించారు. అనంతరం శివపార్వతులను గ్రామ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కిలారు రామ కోటేశ్వరరావు, ఆలయ అర్చకులు మేడేపల్లి రామకోటేశ్వరరావు, ఆలయ సిబ్బంది శ్రీనివాసచారి, గ్రామ మాజి సర్పంచ్ నన్నక లక్ష్మీ, నన్నక నాగబాబు, గుడిపూడి రమేష్, అధిక సంఖ్య లో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పెద్దమందడి మండల బిజెపి అధ్యక్షుడిగా కావలి తిరుపతయ్య

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్): పెద్దమందడి మండల బిజెపి నూతన అధ్యక్షుడిగా వెల్టూరు గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు కావలి తిరుపతయ్య ఎంపికయ్యారు. శనివారం బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ ఆధ్వర్యంలో పలువురు బిజెపి నాయకులు గ్రామానికి చేరుకుని తిరుపతయ్యకు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బి. శ్రీశైలం, బండారు కుమారస్వామి రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి జిల్లా నాయకులు కొత్త కాపు శివారెడ్డి ముప్పూరి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి మండలాధ్యక్షుడిగా సంధ వెంకటేష్

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):

వనపర్తి మండల బిజెపి నూతన అధ్యక్షుడిగా కడుకుంట్ల గ్రామానికి చెందిన సంధ వెంకటేష్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం జిల్లా అధ్యక్షులు డి. నారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. కడుకుంట్ల గ్రామ అధ్యక్షుడిగా మండల యువ మోర్చా అధ్యక్షునిగా ప్రధాన కార్యదర్శిగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా పనిచేసిన వెంకటేష్ కు మండల పార్టీ అధ్యక్షులుగా నియమించడంతో గ్రామస్తులు, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి సబి రెడ్డి వెంకట్ రెడ్డి వి శ్రీశైలం జిల్లా నాయకులు శ్రీనివాస్ గౌడ్ పెద్దిరాజు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి కదిరే మధు ఎద్దుల దేవేందర్ పోతు శ్రీనివాసులు రాజేష్ కాటమోని శ్రీనివాస్ గౌడ్ వాకిటి సుదర్శన్ జైపాల్ రెడ్డి కొమారి అంజి రాకేష్ రెడ్డి గాంధీ పాల్గొన్నారు.



## అన్న ప్రసాద వితరణ నిర్వాహకులకు ఘన సన్మానం

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్): అయ్యప్ప స్వామి ఆలయంలో అన్న ప్రసా ద వితరణ నిర్వాహకులకు ఆలయ కమిటీ తరఫున ఘన సన్మానం జరిగింది. గత ఏడాది దీపావళి పండగ నుండి ఈ ఏడాది మహాశివరాత్రి వరకు అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ కమిటీ తరపున నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్ర మానికి బాధ్యతలు చేపట్టి దిగ్విజయం చేసిన శివ స్వాములు రాము, చెన్నయ్యలకు ఘన స్వాగతం లభించింది. ఆలయ కమిటీ అధ్యక్షులు నగేష్ ప్రధాన కార్యదర్శి ము త్తు కృష్ణ గట్టు వెంకన్న చిట్యాల నరేందర్ కావలి నాగరాజు వెంకటేష్ యాదవ్ గోపి యాదవ్ కొండ ప్రకాష్ ఆనంద్ వారికి శాలువా కప్పి సేవలను కీర్తించారు.



## నారీశక్తి పరుగు పందెం విజయవంతం

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్): నెహ్రూ యువ కేంద్రం, నిస్వార్థ ఆర్గనైజేషన్ అధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన నారీ శక్తి 500 మీటర్స్ పరుగు పందెంలో వనపర్తి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు చాలా ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమాన్ని జిల్లా క్రీడల అధికారి సుధీర్ కుమార్ రెడ్డి ప్రారంభించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. నారీ శక్తి ముఖ్య ఉద్దేశం మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి కావాలని చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి సుదీర్ రెడ్డి, మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.వెంకట్ ప్రసాద్, లెక్చరర్ పి.శ్రీనివాస్, పిఈటి మురళి కృష్ణ, నిస్వార్థ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు ప్యార్సాని అరవింద్ సంస్థ సభ్యులు వంశీ పాల్గొన్నారు.





## అన్ని దానాల్లో అన్నదానం గొప్పది

- నాచారం చౌరస్తా శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:

నాచారం చౌరస్తాలో ఉన్న శ్రీ రాజరాజేశ్వరీ దేవాలయం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఆ పరమశివుని ఆశీస్సులతో ప్రతి ఏటా సుమారుగా 200 నుండి 500 మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, ఉపాధ్యక్షులు రాజు గౌడ్, ట్రెజరర్ కృష్ణ, ఇస్లావత్ శ్రీనివాస్ నాయక్ ,బాలు నాయక్ పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి మాజీ కళాకారుడు పోలిశెట్టి రాంబాబు మృతి

మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 09:



మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రజానాట్యమండలి మాజీ కళాకారుడు సినీ నిర్మాత వ్యాపారవేత్త, పోలిశెట్టి రాంబాబు(58) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. గత కొన్ని రోజులు నుంచి దీర్ఘకాలిక వ్యాధులతో అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలిశెట్టి రాంబాబు సి.పి.ఎం అనుబంధ సంస్థ అయిన ప్రజానాట్యమండలిలో పనిచేశారు. అనేక ప్రదర్శనలో ఆటలు, పాటలు పాడి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. సినీ నిర్మాతగా గోడ మీద పిల్లి సినిమాకు నిర్మాతగా పనిచేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపార రంగంలో రాణించారు అనేక వెంచర్లు వేసి వ్యాపారం చేశారు. మృత దేహాన్ని శుక్రవారం రాత్రి మిర్యాలగూడ తరలించారు. ఆయనకు భార్య పిల్లలు ఉన్నారు. ఆయన మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సి.పి.ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు పరశురాములు, నాయకులు వీరాచారి సంతాపం ప్రకటించారు.

## బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ గెలవాలని శివుడికి అభిషేకం..

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):

నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ విజయం సాధించాలని పట్టణ అధ్యక్షులు బచ్చు రాము శివుడికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. శనివారం కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయానికి చేరుకుని అభిషేకం చేసి దేశంలో 400 ఎంపీ సీట్లు గెలిచే విధంగా స్వామివారిని వేడుకున్నారు. భరత్ ప్రసాద్ రెండు లక్షల మెజారిటీతో గెలవాలని మొక్కారు.

